శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు


మేళ్లచెరువు : ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకుడు


మఠంపల్లి : మట్టపల్లిలో శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి కల్యాణం


మోతె : నామవరం శివాలయంలో పూజలు చేస్తున్న నాయకులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి కల్యాణాన్ని శుక్రవారం రాత్రి అర్చకులు, ధర్మకర్తలు వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా మహాన్యాసపూర్వక ఏకాదశ మహారుద్రాభిషేకం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు దంపతులు, చెన్నూరు విజయ్‌కుమార్ దంపతులు, అర్చకులు మార్తి దుర్గాప్రసాద్‌శర్మ, లక్ష్మీనరసింహమూర్తి, నాగభూషణం, సీతారామాచార్యులు, రాజేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని ఆయా శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శివాలయంలో ఎమ్మెల్యే పద్మావతి పూజలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలో శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారు జామునే 4గంటలకు దేవాలయంలో అభిషేకాలు ప్రారంభించారు. అనంతరం స్వామి వారికి బలిహరణ, లింగోద్భావ కాలమహన్యాస పూర్వక శతరుద్రాభిషేకాలు, తదుపరి పుష్పాలంకరణ, తీర్థప్రసాద వినియోగాలు నిర్వహించారు. ఈ పూజల్లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, ఎంపీపీ కొట్టె పద్మసైదేశ్వరరావు, జెడ్పీటీసీ పద్మ గోవిందరెడ్డి, పోశం నర్సిరెడ్డి, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ హజరత్ అలీ, ఈఓ కొండారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండల కేంద్రంతో పాటు మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. మండలంలోని సోమారం గ్రామ పంచాయతీ పరిధిలోని సోమప్ప దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఇటువంటి శ్రీనివాస శాస్త్రీ వేద మంత్రోత్సవాల నడుమ సుప్రభాతం, అభిషేకాలు, మహాన్యాస వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, వైస్‌చైర్మన్ లోడంగి లక్ష్మయ్య, సభ్యులు సైదులు భక్తులకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. సోమప్ప ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రావు–పావని దంపతులు, నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, ప్రధాన కార్యదర్శి జిలకర రామస్వామి, కందిబండ శ్రీనివాస్‌రావు, విశ్వనాథం తదితరులు తాగునీరు అందజేశారు. పూజల్లో హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, ఎంపీపీ లకుమళ్ల జ్యోతి భిక్షం, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, తాళ్ల సురేష్‌రెడ్డి, కృష్ణారావు, భుజంగరావు, హరికృష్ణారెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్తలు గోల్ల సుధాకర్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, సైదయ్య, మోహన్, పుల్లయ్య, నటరాజ్, పూజలు నిర్వహించారు.

నేరేడుచర్లలో...

పట్టణంలోని అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు శివప్రసాద్‌శర్మ, ఆలయ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వర్‌రావు తదితరులున్నారు.

మునగాల : మండలంలోని ఆయా గ్రామాల శివాలయాల్లో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రం శివారులోని చెరువుగట్టు శివాలయం, తాడువాయిలో గల శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం, మండల కేంద్రంలో గల శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయం, రేపాల శివాలయంలో దేవస్థాన కమిటీల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. చెరువుగట్టులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాట ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి పాల్గొని స్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరువుగట్టు శివాలయంలో పురోహితులు వారణాసి బుచ్చిరామయ్యశాస్త్రి, వారణాసి కిశోర్ శర్మ ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండలంలోని శివాలయాల్లో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శివాలయం వద్ద నిర్వహించిన కోలాట ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం, పోనుగోడు, గరిడేపల్లితో పాటు గడ్డిపల్లి శివాలయాల్లో శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. పోనుగోడు శివాలయంలో బొలిశెట్టి వీరయ్య–రామచంద్రమ్మ కుమారులు బొలిశెట్టి కృష్ణయ్య–వెంకటమ్మ, బొలిశెట్టి సత్యమయ్య–లలిత, బొలిశెట్టి లక్ష్మయ్య–అరుణ, సుందరి శ్రీనివాస్–జ్యోతి, బొలిశెట్టి జానకిరాములు–ప్రవీల, బొలిశెట్టి వెంకటేశ్వర్లు–లక్ష్మి మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో మహాశివరాత్రి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి వారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు దర్శనం కోసం బారులుదీరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అమర్ గౌడ్, సభ్యులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గోమాతకు పూజలు చేశారు. కార్యక్రమంలో ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్ చార్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని నామవరం శివాలయంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఈదయ్య, భక్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : మండలంలో మహాశివరాత్రి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయమే శివాలయాలకు వెళ్లి ప్రత్యేక అభిషేకాలు చేయించారు. చింతలపాలెం, చింతిర్యాల, రేబల్లెలోని శివాలయాల్లో స్వామి వారి కల్యాణోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


మునగాలలోని చెరువుగట్టు శివాలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


హుజూర్‌నగర్ : దర్శనం కోసం భక్తుల బారులు


నడిగూడెం శివాలయంలో భక్తుల పూజలు


చిలుకూరు శివాలయంలో పూజలు


హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతిర్యాలలో కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు


గరిడేపల్లి : పోనుగోడు శివాలయంలో అన్నదానం


నేరేడుచర్ల : సోమప్ప ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న సీఐ చరమందరాజు


హుజూర్‌నగర్‌రూరల్ : గోమాతకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

క్లుప్తంగా

ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

మోతె : ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే కరువు మండలాలుగా ప్రకటించాలని అన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఎగువ ప్రాంతాల నుంచి నాగార్జునసాగర్‌కు నీరు రాకపోవడంతో ఎడమకాల్వకు, శ్రీరాంసాగర్ కాల్వకు నీళ్లు రాక జిల్లాలో లక్షలాది ఎకరాల్లో వరి పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. నియోజకవర్గంలో సాగు చేసిన వరిపంటలకు ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీరు అందించి రైతులను ఆదుకోవాలన్నారు. కరువులో రైతులను, వ్యవసాయ కార్మికులను ఆదుకొని ప్రతి కుటుంబానికి 200రోజులు ఉపాధి పని కల్పించాలన్నారు.

బాలకోటేశ్వరస్వామి ఆలయంలో పూజలు


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నడిగూడెం : మండలంలోని వల్లాపురం రెవెన్యూ పరిధిలోని శ్రీ బాలకోటేశ్వరస్వామి జాతర శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన


సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ ఆశ, కాంగ్రెస్ నాయకులు

మోతె : మండలంలోని తుమ్మగూడెం గ్రామంలో శుక్రవారం సీసీరోడ్డు, డ్రైనేజీ పనులకు ఎంపీపీ ముప్పాని ఆశ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ఎమ్మెల్యే పద్మావతి నిధులతో సీసీరోడ్డు, డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, వీరండి రామాచారి, పులి ఈదయ్య, సైదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం


క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ రవీందర్

నేరేడుచర్ల : క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని మండల ఎస్‌ఐ రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాపోటీలను నిర్వహించడం అంటే క్రీడాకారులను ప్రోత్సహించడమేనని అన్నారు. కార్యక్రమంలో బహుమతుల దాతలు ప్రార్థనబోయిన నాగరాజు, బుర్రి శ్రీను, కాంగ్రెస్ మండల కార్యదర్శి పడిగపాటి సైదిరెడ్డి, బుర్రి శ్రీను, స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రాపోలు మహేష్, క్రీడల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశం, మాచర్ల వివేక్, నన్నెపంగ సైదులు, పవన్, సైదా, నరేష్, రామకృష్ణ తదితరులున్నారు.

శివరాత్రి రోజు బయటపడిన శివలింగం


సర్వారంలో బయటపడిన శివలింగం

గరిడేపల్లి : మహాశివరాత్రి రోజున శివలింగం బయటపడిన ఘటన మండలంలోని సర్వారం గ్రామశివారులో గల నల్లగుట్ట వద్ద వెలుగు చూసింది. శుక్రవారం శివరాత్రి రోజున ఉదయం గుట్టపైకి వెళ్లి చూడగా చెట్ల మధ్యన బండ కింద ఉన్న పుట్టను పెకిలించగా శివలింగం బయట పడింది. దీంతో మహాశివరాత్రి రోజున శివలింగం వెలిసిన విషయం తెలియడంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వచ్చి పూజలు నిర్వహిస్తున్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం


చిలుకూరు : వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు

చిలుకూరు : మండలంలోని దూదియాతండాలో గల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ మఠాధిపతులు పమ్మి బ్రహ్మయ్యాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అనంతారపు పిచ్చయ్యాచారి, నిర్వాహకులు పరిపూర్ణ చారి, ఉపేందర్, పోతూలూరా చారి, నాగ, వేణు, పవన్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలో శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం దాతలు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బాణాల కవిత, జూలూరి వీరాచారి, రాజాచారి, ధనాచారి, వంశీ పాల్గొన్నారు.

కోదాడ : పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి– గోవిందమాంబల కల్యాణాన్ని ఆలయ నిర్వాహకులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జూకూరి అంజయ్య, కోట తిరపతయ్య, ఎస్‌వీ.చారి, హనుమంతరావు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలో గల శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 46వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాలుగు రోజుల పాటు నిర్వహించే మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీగోవిందమాంబ సమేత, జగద్గురు వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణాన్ని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించారు. తొలుత శ్రీగోవిందమాంబ, శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఎదుర్కోళ్ల కార్యక్రమాన్ని పురవీధుల్లో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ, కార్యదర్శి ఇనుగుర్తి వీరాచారి, సభ్యులు ముత్యాల కృష్ణమాచారి, ముత్యాల ఓంకారం, ముత్యాల శివ, ఆలయ అర్చకులు ద్రోణా వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.


మునగాలలో స్వామివారి ఎదుర్కోళ్లు..

దేశంలో కాంగ్రెస్ గెలవడం చారిత్రాత్మక అవసరం


సమావేశంలో మాట్లాడుతున్న వర్రె వెంకటేశ్వర్లు

కోదాడ : దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం చారిత్రాత్మక అవసరమని, ప్రజలు ఈ విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సమాచార హక్కు మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం పట్టణంలో సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం –2005పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉందన్నారు. ఈ చట్టం పూర్తిస్థాయిలో అమలైతే అవినీతి లేని పాలన అందుతుందని, అప్పుడే అభివృద్ధి సాధ్యమతుందన్నారు. ప్రభుత్వాలు చేస్తున్న చట్టాలు, పాలన వ్యవహారాలు సామాన్యులు తెలుసుకొనే విధంగా సమాచారహక్కు చట్టాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశంలో మరోసారి అధికారంలోకి రావాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి వెలికి తీయాలని కోరారు. కార్యకర్తలు చట్ట పరిధిలో మాత్రమే పనిచేయాలని, దీనిని అడ్డుపెట్టుకొని అధికారులను వేధిస్తున్నారనే ఆరోపణలు రాకుండా వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు బాగుందని, అవినీతి రహిత సమాజం దిశగా కాంగ్రెస్ పాలన సాగాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రధాన కార్యదర్శి చేకూరి శివ, ఉపాధ్యక్షుడు విక్టర్ బాబు, ఏసుపాదం, ఉపేందర్, గంధం పాండు, మాతంగి శ్రీను, నకిరేకంటి నాగేంద్రబాబు, రషీద్, రామారావు, ఎంఎస్ విద్యాసంస్థల సీఈఓ ఎస్ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

- కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి


హుజూర్‌నగర్‌రూరల్ : ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని సన్మానిస్తున్న ఎంపీపీ గూడెపు శ్రీనివాస్


నేరేడుచర్ల : మాట్లాడుతున్న కొత్తపల్లి రేణుక

హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సమానతలు లేకుండా చూడాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, ఎంపీడీఓ పి.లావణ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాములు శివారెడ్డి, కార్యదర్శి గిరిజాకుమారి, కాంగ్రెస్ నాయకురాలు చావా కిరణ్మయి, సీతమ్మ, ఉష, కవిత, తన్నీరు మల్లికార్జున్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, గురవయ్య, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నేరేడుచర్ల : మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక పాల్గొని మాట్లాడారు. మహిళలకు సమాజంలో సమానత్వాన్ని కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంతో పాటు రక్షణ కల్పించాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య, మరియమ్మ, మౌలాంబీ, ఫాతిమా, సుమలత, శారద, లక్ష్మి, నాగమణి, లావణ్య, అచ్చమ్మ, ఝాన్సీ, నమ్రత ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవెల్లి అరుణ్‌కుమార్, నాయకులు మచ్చ శ్రీను, వెంకన్న, హుసేన్, జానమ్మ, రాములమ్మ, జానకమ్మ, వెంకన్న, వెంకటేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళా దినోత్సవం

కోదాడ : పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వాసవీ క్లబ్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా వైద్యులు, నర్సులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఓరుగంటి సత్యనారాయణ, పురుషోత్తం, సతీష్, రాయపూడి వెంకటనారాయణ, పబ్బా గీత తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి


కోదాడరూరల్ : విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తదితరులు

కోదాడరూరల్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావ్ విగ్రహాలను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావ్ ఆశయాలకనుగుణంగా పనిచేసి హక్కులను సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు..

గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింత శ్రీనివాసరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన ఆయన వర్ధంతి సభలో ఆమె పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎమ్మెల్యే పద్మావతికి వినతి

కోదాడ : పట్టణంలోని కొమరబండ నుంచి దుర్గాపురం వరకు ఉన్న ప్రధాన రహదారికి మహాత్మా గాంధీ రోడ్డుగా నామకరణం చేయాలని కోదాడకు చెందిన సత్యమేవ జయతే సంస్థ అధ్యక్షుడు నాదేళ్ల బాలకృష్ణ శుక్రవారం ఎమ్మెల్యే నలమాద పద్మావతిని కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే నామకరణ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీలను కోరారు.

మానవ నిర్మిత అడవి సందర్శన


అడవిని సందర్శిస్తున్న కేశవులు తదితరులు

మోతె : మండలంలోని రాఘవాపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో జలసాధన సమితి వ్యవస్థాపకుడు దుచ్చర్ల సత్యనారాయణ నిర్మించిన (మానవ నిర్మిత అడవి) ఫారెస్టును శుక్రవారం సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు సందర్శించారు. ఈ సందర్భంగా కేశవులు మాట్లాడుతూ.. ఈ అడవి చుట్టూ తిరిగి అడవిలో పక్షులు, పెద్దపెద్ద వృక్షాలు, వన ఔషధ మూలికలు, పచ్చదనం, ఆహ్లాద వాతావరణం ఆస్వాదించామన్నారు. దుచ్చర్ల సత్యనారాయణ అడవిని నిర్మించడం గొప్ప విషయమన్నారు. ఈ అడవిలో ఎన్నో మూగ జీవాలు, పక్షులు, వృక్షాలు, ఔషధ మొక్కలు, పుష్పాలు ఉండడం విశేషమన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా మానవ నిర్మిత అడవిలో ఉన్న ఆలయాలను, గ్రామదేవతలను దర్శించుకున్నామన్నారు. ఆయన వెంట దుచ్చర్ల సత్యనారాయణ, గొని సంతోష్, అర్వపల్లి ఉపేందర్, బానోతు వీరన్న, అన్వేష్, గునగంటి నాగరాజుగౌడ్, బోనగిరి సందీప్, సంతోష్, చింతపల్లి వెంకన్న, సైదులు, అజ్మత్, రాజు, తదితరులు ఉన్నారు.

ఎస్సీసెల్ మండల అధ్యక్షుడిగా మాతంగి జోజి


జోజికి నియామక పత్రం అందజేస్తున్న శ్రీనివాస్

హుజూర్‌నగర్ : మఠంపల్లి మండల ఎస్సీసెల్ అధ్యక్షుడిగా మాతంగి జోజి నియమితులయ్యారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్‌లోని మంత్రి ఉత్తమ్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అమరారపు శ్రీనివాస్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గెల్లి రవి, బచ్చలకూరి బాబు, చిలక గురవయ్య, గల్లా వెంకటేశ్వర్లు, కస్తాల శ్రావణ్, సుదర్శన్, సైదులు, సింగారపు సైదులు, ఎల్లారెడ్డి, పిచ్చిరెడ్డి, సామిల్, ప్రవీణ్‌కుమార్, రావూరి విజయ భాస్కర్, ఎం.భిక్షం తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనారిటీ పాస్టర్స్ మండల కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్ : పట్టణంలో యునైటెడ్ క్రిస్టియన్ మైనారిటీ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో హుజూర్‌నగర్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రెసిడెంట్‌గా పి.పీటర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జాన్‌పాల్, వైస్ ప్రెసిడెంట్‌గా కృపానందం, ప్రధాన కార్యదర్శిగా మోజేస్, ట్రెజరర్‌గా అదాం, జాయింట్ సెక్రటరీ మేజేస్‌పాల్, గౌరవ సలహాదారులుగా జ్ఞానసుందరరావును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్లు శామ్యూల్, సుధాకర్, డేవిడ్ రాజు, అభిషేక్, మాధవరావు, జేమ్స్, కరుణాకర్, దయాకర్, ఇశ్రోను, సంతోష్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బోరునీటిని వాడుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

అనంతగిరి : ప్రభుత్వ బోరు నీటిని వ్యవసాయ అవసరాలకు వాడుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోతు బాబునాయక్ అన్నారు. మండలంలోని పాతగోల్‌తండా గ్రామపంచాయతీ పరిధిలోని మీట్యాతండాలో ప్రభుత్వ బోరు బావిని శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కొన్ని సంవత్సరాల క్రితం వాయిలసింగారం క్రాస్‌రోడ్డు వద్ద ప్రయాణికుల తాగునీటి అవసరాలకు ప్రభుత్వం చేతిపంపును ఏర్పాటు చేసింది. ఆ బోరుబావికి ఉన్న చేతిపంపును తీసి గ్రామ పల్లెప్రకృతి వనానికి నీటిని అందిస్తున్నారు. ఇదే క్రమంలో 15రోజుల నుంచి పల్లెప్రకృతి వనానికి వెళ్తున్న పైప్‌లైన్ నుంచి మరో పైప్‌లైన్ ఏర్పాటు చేసి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి ఓ రైతు నీటిని వాడుకుంటున్నాడని, గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కార్యదర్శి అక్రమంగా బావి నింపుకుంటున్న వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. కార్యదర్శిపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇదిలా ఉండగా నెల క్రితం బోరు నుంచి పక్కకు పెట్టిన చేతిపంపును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పై విషయాలపై ఇన్‌చార్జ్ ఎంపీడీఓను వివరణ కోరగా.. ఇప్పటి వరకు ఆ విషయాలు తమ దృష్టికి రాలేదన్నారు.